# నాలెడ్జ్ రియల్టీ ట్రస్ట్ @ రూ. 95-100

- ఆగస్ట్ 5–7 మధ్య పబ్లిక్ ఇష్యూ
- రూ. 4,800 కోట్ల సమీకరణకు రెడీ



**ముంబై:** నాలెడ్జ్ రియల్టీ ట్రస్ట్(కేఆర్‌టీ) పబ్లిక్ ఇష్యూకి ఒక్కో యూనిట్ ధరల శ్రేణి రూ. 95–100గా ప్రకటించింది. ఇష్యూ ఆగస్ట్ 5న ప్రారంభమై 7న ముగియనుంది. సత్వా గ్రూప్, పీఈ దిగ్గజం బ్లాక్‌స్టోన్‌కు పెట్టుబడులున్న కంపెనీ ఐపీవోలో భాగంగా రూ. 4,800 కోట్ల విలువైన యూనిట్ల(రీట్స్)ను తాజాగా జారీ చేయనుంది. తొలుత కంపెనీ ఐపీవో ద్వారా రూ. 6,200 కోట్లు సమీకరించే ప్రణాళికలు వేసింది. అయితే గత నెలలో ఇన్వెస్టర్ల నుంచి రూ. 1,400 కోట్లు సమకూర్చుకుంది. దీంతో ఇష్యూ పరిమాణం తగ్గింది. స్థూల అసెట్ విలువ(రూ. 62,000 కోట్లు) రీత్యా కేఆర్‌టీ దేశంలోనే అతిపెద్ద రీట్‌గా నిలవనుంది. గతేడాది(2024–25) రూ. 3,432 కోట్ల నిర్వహణ ఆదాయం సాధించింది. ముంబై, బెంగళూరు, హైదరాబాద్‌సహా ఆరు నగరాలలో 46 మిలియన్ల చదరపు అడుగులలో దాదాపు 30 కార్యాలయ ఆస్తులను కలిగి ఉంది. రీట్‌లో బ్లాక్‌స్టోన్, సత్వా గ్రూప్ 80 శాతం వాటాను కలిగి ఉంటాయి. దేశీయంగా ప్రస్తుతం బ్రూక్‌ఫీల్డ్ రియల్టీ ట్రస్ట్, ఎంబసీ ఆఫీస్ పార్క్స్ రీట్, మైండ్‌స్పేస్ బిజినెస్ పార్క్స్ రీట్, నెక్సస్ సెలక్ట్ ట్రస్ట్.. స్టాక్ ఎక్స్ఛేంజీలలో లిస్టింగ్ పొందాయి. నెక్సస్ సెలక్ట్ రిటైల్ రియల్టీ విభాగంలో పోర్ట్‌ఫోలియోను కలిగి ఉంటే.. మిగిలిన మూడు సంస్థలు అద్దె ఆదాయాన్ని ఆర్జించే కార్యాలయ ఆస్తులను నిర్వహిస్తున్నాయి.